# సభకు సన్నద్ధంగా..

- రేపు సిరిసిల్లలో అధినేత కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ
- నేడు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ రాక

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ) : అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివారం ఎన్నికల సమరభేరి మోగించారు. కలిసొచ్చిన ఉద్యమాల గడ్డ హుస్నాబాద్ నుంచి ప్రచారానికి శ్రీకారం చుట్టిన ఆయన, మంగళవారం సిరిసిల్లలో పాల్గొననున్నారు. జిల్లా కేంద్రంలోని మొదటి బైపాస్ రోడ్డులో కే కన్వెనక్షన్ ఎదురుగా 25ఎకరాల స్థలంలో ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించనుండగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ నేతృత్వంలో సభ విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. స్థలాన్ని చదును చేయించారు. హైదరాబా ద్ నుంచి టెంట్లు, పైకప్పునకు కావాల్సిన పరికరాలన్ని తెప్పించారు. నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జడ్పీ చైర్‌పర్సన్ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, ఆర్‌బీఎస్ జిల్లా కన్వీనర్ గడ్డం నర్సయ్య, నాయకులు చీటి నర్సింగరావు, బొల్లి రామ్మోహన్‌తోపాటు ముఖ్య నాయకులంతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హెలీకాప్టర్‌లో వస్తున్నందున సభాస్థలికి కిలో మీటరు దూరంలో ని హెలీప్యాడ్‌ను సిద్ధం చేశారు. కాగా, హెలీప్యాడ్‌ను ఆదివారం బాంబ్‌స్క్వాడ్ సిబ్బంది తనిఖీ చేశారు.

### నేడు జిల్లాకు మంత్రులు

కేసీఆర్ సభకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, అమాత్యు డు రామన్నతోపాటు మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ కే కేశవరావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ సిరిసిల్లకు వస్తున్నారు. సభా ఏర్పాట్లను పరిశీలించనున్నారు. జనసమీకరణ, వివిధ అంశాలపై పార్టీ కార్యకర్తలు, నాయకులకు దిశానిర్దేశం చేయనున్నారు.

### ఇంటింటికీ బొట్టుపెట్టి ఆహ్వానిస్తూ..

ఆశీర్వాద సభను సక్సెస్ చేసేందుకు పార్టీ నాయకులంతా శ్రమిస్తున్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళా, కార్మిక విభాగాలు, యువజన విభాగాలు ఇంటింటికీ వెళ్లి బొట్టుపెట్టి సభకు రమ్మని ఆహ్వానిస్తున్నా రు. వారం రోజులుగా ఇంటింటికీ తిరిగి జన సమీకరణ చేస్తున్నారు. ఐదోసారి సిరిసిల్ల ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికల రంగంలోకి వస్తున్న రామన్నను ఆశీర్వదించేందుకు ఇండ్లకు తాళం పెట్టికు టుంబాలతో తరలివచ్చేందుకు సిద్ధమవుతున్నారు.

### పార్కింగ్ స్థలాలు

సభకు వచ్చే వాహనాలను పార్కింగ్ చేసేందుకు ప్రత్యేక స్థలాలు ఏర్పాటు చేశారు. ఎస్పీ అఖిల్‌మహాజన్, ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ ఉదయ్‌రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, గంభీరావుపేట, వీర్నపల్లి మండలాల నుంచి వచ్చే వాహనాలను రెండో బైపాస్ రోడ్డులోని మెడికల్ కాలేజీ ఎదుట ఐదెకరాల స్థలాన్ని కేటాయించారు. సిరిసిల్లలోని అన్నివార్డుల నుంచి వచ్చే ప్రజల కోసం మొదటి బైపాస్ రోడ్డులోని నర్సింగ్ కళాశాల వద్ద ఐదెకరాల స్థలం, జిల్లెల్ల, తంగళ్లపల్లి, ముస్తాబాద్ మండలాల నుంచి వచ్చే వారికి మానేరు బ్రిడ్జి, అపార్ట్‌మెంట్ పక్కన ఉన్న ఖాళీ స్థలం, ఇతర వాహనాల కోసం రంగినేని ట్రస్టు వద్ద 40 ఎకరాల్లో ఏర్పాట్లు చేశారు.

## మంత్రి ప్రశాంత్‌రెడ్డికి జోగినపల్లి పరామర్శ



ప్రశాంత్‌రెడ్డి తల్లి చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న జోగినపల్లి రవీందర్‌రావు, మండల నాయకులు

బోయినపల్లి, అక్టోబర్ 15: మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తల్లి నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో బీఆర్ రాష్ట్ర నాయకుడు జోగినపల్లి రవీందర్‌రావు ఆదివారం మంత్రి ఇంటికి వెళ్లి ప్రశాంత్‌రెడ్డిని, కుటుంబసభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, వైస్ ఎంపీపీ కొంకటి నాగయ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు అనుమూల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# చల్మెడను గెలిపించుకుంటాం

- తిమ్మాపూర్, రామన్నపేటలో ఇంటింటా ప్రచారం
- బీఆర్ఎస్‌కే మద్దతంటూ హారతి పట్టిన ప్రజలు

చందుర్తి, అక్టోబర్ 15: ప్రజల పక్షపాతి బీఆర్ఎస్ పార్టీకి ప్రజల మద్దతు పెరుగుతోంది. సకల వర్గాలు కారు గుర్తుకే ఓటు వేస్తామని ప్రతిన బూనుతున్నారు. ఆదివారం మండలంలోని తిమ్మాపూర్, రామన్నపేటలో బీఆర్ఎస్ నేతలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులను వివరించారు. గడపగడపకూ కరపత్రాలతో ప్రచారం చేయగా వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహరావుకే ఓటు వేస్తామని ప్రజలు వివరించారు. చల్మెడను గెలిపించుకుంటామని స్వచ్ఛందంగా చెప్పడం విశేషం. మహిళలు, వృద్ధులు బీఆర్ఎస్ నేతలకు తోడుగా ప్రచారంలో పాల్గొనగా ఎంపీపీ బైరగోని లావణ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, కేడీసీసీబీ డైరెక్టర్ జలగం కిషన్‌రావు, ఏఎంసీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దప్పుల అశోక్, యువజన విభాగం బీఆర్ఎస్ అధ్యక్షుడు భూక్య గబ్బర్‌సింగ్, ఎంపీటీసీ పెగ్గెర్ల రమేశ్, దారం కావ్యశ్రీబాల్‌రెడ్డి, సర్పంచులు దమ్మ ఆనందం, అట్టెపల్లి రమ్య, ఐల్నేని కమలాకర్‌రావు, లింగంపల్లి కరుణాకర్, లింగంపల్లి సత్తయ్య, రాపెల్లి గంగాధర్, లక్ష్మీనారాయణ, ఏఎంసీ డైరెక్టర్లు పోతరాజు నగేశ్, సిరికొండ మల్లయ్య, గుడిసె రమేశ్, కో-ఆప్షన్ మెంబర్ బత్తుల కమలాకర్, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు బొప్ప వెంకటి, గ్రామ శాఖల అధ్యక్షులు ఆకుల ఎల్లయ్య, కాపిళ్ల శంకర్, తిప్పని అజయ్, గొల్లపల్లి పరశురాములు, ఆశాల దేవరాజు, సీనియర్ నేతలు చెన్నమనేని కమలాకర్‌రావు, మరాఠి మల్లిక్, నల్మాస్ వెంకట్‌రెడ్డి, బైరగోని రమేశ్ ఉన్నారు.

### రుద్రంగిలో ఇంటింటా ప్రచారం

రుద్రంగి, అక్టోబర్ 15: రుద్రంగిలో ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య, బీఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మీ నరసింహరావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బంగారు తెలంగాణ కోసం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహరావుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ కంటె రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు జమీల బేగం, నాయకులు గంగం మహేశ్, మంచె రాజేశం, చెప్యాల గణేశ్, దయ్యాల కమలాకర్, దాసరి గంగారాజం, దయ్యాల నారాయణ, కాదాసు లక్ష్మణ్, పూదరి శ్రీనివాస్, నరేశ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చందుర్తి: తిమ్మాపూర్‌లో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు



రుద్రంగిలో చల్మెడ లక్ష్మీ నరసింహారావుకు మద్దతుగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# వేములవాడలో ఎగిరేది గులాబీ జెండానే

- చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలి
- బీఆర్ఎస్ యువజన విభాగం మండలాధ్యక్షుడు జీవన్‌గౌడ్

కోనరావుపేట, అక్టోబర్ 15: రాబోయే ఎన్నికల్లో వేములవాడలో ఎగిరేది గులాబీ జెండానే అని, అందుకు యువకులు ముందుండి ప్రచారం చేయాలని బీఆర్ఎస్ యువజన విభాగం మండలాధ్యక్షుడు ముష్నం జీవన్‌గౌడ్ పేర్కొన్నారు. సుద్దాల గ్రామంలోని ఎల్లమ్మ ఆలయ ఆవరణలో కనగర్తి, పల్లిమక్త, సుద్దాల గ్రామాలకు చెందిన యువకులతో కలిసి సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయడంతో పాటు వేములవాడలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహరావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతిపక్షాల అసత్యపు మాటలను తిప్పికొట్టాల్సిన బాధ్యత యువతపై ఉందని చెప్పారు. సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. ఇక్కడ కొలనూర్ పీఏసీఎస్ చైర్మన్ సంకినేని రామ్మోహన్‌రావు, వైస్‌చైర్మన్ కాశవేణి మహేశ్‌యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు అనిల్, యువజన విభాగం గ్రామ శాఖ అధ్యక్షుడు బాబు, జాగిరి కిరణ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు కచ్చకాయల మహేశ్, కాశవేణి మహేశ్, ఉప్పుల ప్రదీప్, మాసం సుమన్, ఎనగంటి నాగేందర్ పాల్గొన్నారు.



యువకులతో కలిసి మాట్లాడుతున్న జీవన్‌గౌడ్

# శైలపుత్రి అలంకారంలో అమ్మవారు

- రాజన్న ఆలయంలో ఘనంగా ప్రారంభమైన శరన్నవరాత్రోత్సవాలు

వేములవాడ టౌన్, అక్టోబర్ 15: వేములవాడ రాజన్న ఆలయంలో దేవీశరన్నవరాత్రోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 6.30 గంటలకు స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో నాగిరెడ్డి మండపంలో కొలువుదీరిన అమ్మవారి మండపం, శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి, శ్రీ రాజరాజేశ్వరిదేవికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్ అర్చకులకు వర్ణి ఇచ్చి కార్యక్రమాలను ప్రారంభించారు. శైలపుత్రి అలంకారంతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. కాగా, రాత్రి వేళలో ఉత్సవమూర్తులు, అమ్మవారిని పెద్ద సేవపై పురవీధులగుండా ఊరేగించగా, భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



శైలపుత్రి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



ఆలయంలో దర్శనం కోసం క్యూలో నిలబడ్డ భక్తులు

వేములవాడ టౌన్, అక్టోబర్ 15: శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా వేములవాడ పార్వతీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయం ఆదివారం భక్తులతో రద్దీగా కనిపించింది. ఉదయాన్నే భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. దాదాపు 9వేలకు పైగా భక్తులు రాజన్నను దర్శించుకున్నారు. వివిధ ఆర్జితసేవల ద్వారా రూ.8 లక్షల ఆదాయం సమకూరినట్లు అధికారులు వెల్లడించారు.

## ఐక్యతతోనే సంఘం అభ్యున్నతి

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 15: సభ్యులందరూ ఐఖ్యంగా ఉన్నప్పుడే సంఘం అభ్యున్నతి జరుగుతుందని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో జరిగిన సిరిసిల్ల తెలంగాణ యునైటెడ్ మోటార్ వైండింగ్ వర్కర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం జరిగింది. ముఖ్య అతిథులుగా చిక్కాల రామారావు, తోట ఆగయ్య హాజరై మాట్లాడారు. వైండింగ్ వర్కర్స్ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రవీందర్‌తో పాటు కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో మానేరు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చింతోజు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సెస్ చైర్మన్ రామారావు

## రాములోరి సన్నిధిలో న్యాయమూర్తులు

గంభీరావుపేట, అక్టోబర్ 15: మండల కేంద్రంలోని శ్రీ సీతారామస్వామి ఆలయాన్ని ఆదివారం కరీంనగర్, సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు సందర్శించారు. ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికారు. ఆలయంలో సుమారు 690 ఏండ్లుగా వెలుగుతున్న నంద దీపం, సీతారామస్వామి మూల విగ్రహాలను న్యాయమూర్తులు దర్శించుకున్నారు. అనంతరం పురాతన ఆలయ విశిష్టతపై చైర్మన్ నర్సాగౌడ్ వారికి వివరించారు. ఇక్కడ కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ, సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యామూర్తి ఎన్.ప్రేమలత, పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.హేమంత్‌కుమార్ ఉన్నారు.



స్వామి వారిని దర్శించుకుంటున్న ప్రధాన న్యాయమూర్తులు